క్లుప్తంగా

గుండె వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జడ్జిలు కాశీ విశ్వనాథ్ ఆచారి, దీప్తి

గుత్తి: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం కర్నూలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు న్యాయమూర్తులు, న్యాయవాదుల కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ ఆచారి, జేఎఫ్‌సీఎం దీప్తితో పాటు న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు, కోర్టు సిబ్బంది 2డీ ఎకో, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు



రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని 10వ వార్డులో గురువారం జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకున్న 300 మంది లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వీఆర్వో సుధాకర్ రెడ్డి, సచివాలయ అడ్మిన్ వినయ్, మున్సిపల్ కౌన్సిలర్ వాల్మీకి శివ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి



మహిళకు నవరత్నాల కరపత్రాలను అందిస్తున్న సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: వైఎస్సార్‌సీపీతోనే పట్టణంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో గురువారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్న పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు.

సీఎంను విమర్శించే స్థాయి 'గుమ్మనూరు'కు లేదు



ఉదయ్‌కిరణ్

గుంతకల్లు: బీసీ బిడ్డగా గుమ్మనూరు జయరామ్‌కు రాజకీయంగా అందలం ఎక్కించిన జగనన్నను విమర్శించే స్థాయి లేదని బీసీ సంఘం జాతీయ సంఘం అధ్యక్షుడు డేరంగుల ఉదయ్ కిరణ్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరుకు చెందిన గుమ్మనూరు జయరామ్‌కు జగనన్న రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. జగన్ ఫోటోతో గెలిచిన ఆయన బీసీ కావడంతో మంత్రివర్గంలో చోటు ఇచ్చారన్నారు. అసెంబ్లీలో అవకాశం కల్పించిన జయరామ్‌కు పార్లమెంట్‌కు వెళ్లే అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎంపీ సీటు ఆఫర్ ఇస్తే ఆయన వద్దన్నారు. జగనన్న కాలిగోటికి పనికిరాని గుమ్మనూరు జయరామ్ ఇప్పుడు ఆయననే విమర్శిస్తుండంతో ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఇక చంద్రబాబునాయుడు, టీడీపీ నాయకులు నోటికి వచ్చినట్లు తిట్టిన జయరామ్‌ను టీడీపీలో చేర్చుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

రాతిదూలం లాగుడు పోటీలు

పామిడి: మండలంలోని పెన్నప్పగుడి ఎర్రితాత ఉత్సవాల్లో భాగంగా గురువారం రాతిదూలెం లాగుడు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతిని గుంతకల్లు ఎమ్మెల్యే వైవీఆర్ అందజేసిన రూ.50 వేల నగదును గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి అందజేశారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి



సీబీ రోడ్డులో కేంద్ర పారా మిలటరీ బలగాలతో మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న పోలీసులు

తాడిపత్రి అర్బన్: వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య సూచించారు. గురువారం కేంద్ర పోలీసు బలగాలతో పట్టణంలోని సీబీ రోడ్డులో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు పోలీసులు అండగా ఉంటామన్నారు. ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడినా, ఎన్నికల నియామావళి ఉల్లంఘించినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు సహకరించాలన్నారు.

కోన తిరునాళ్లకు సర్వం సిద్ధం

- నేటి నుంచి కోన రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



కోన రామలింగేశ్వరుడి మూలవిరాట్



అలంకరణలో రథం

యాడికి: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవక్షేత్రాలు శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు ముస్తాబయ్యాయి. యాడికి మండలంలోని కోనుప్పలపాడు గ్రామ సమీపంలో కోనలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతుల కల్యాణానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ఏటా మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. జిల్లా నుంచే కాకుండా కర్నూలు, వైఎస్సార్ జిల్లాల నుంచి వేలాది మంది కోన రామలింగేశ్వరుడిని దర్శించుకుంటారు. ఉత్సవాలను మార్చి 8 నుంచి 11వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. కోనక్షేత్రంలోని రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలను 8న సాయంత్రం పుట్టమన్ను తేవడంతో ప్రారంభిస్తారు. రాత్రి రాయభారం, మార్చి 9 తెల్లవారుజామున 5 గంటలకు స్వామి ల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం గ్రామానికి చెందిన కోన బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం, 2గంటల నుంచి రథోత్సవం నిర్వహించనున్నారు. 10న వసంతోత్సవం, అన్నదానం, 11న సాయంత్రం 5 గంటలకు కోనుప్పలపాడులో స్వామి పల్లకి గ్రామోత్సవం ఉంటుందని కార్యనిర్వాహకుడు, ఆలయ కమిటీ సభ్యులు కోన జగదీశ్వర రెడ్డి, కోన వెంకటశివారెడ్డి తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి..

కోన తిరునాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య సూచించారు. గురువారం డీఎస్పీ కోనప్పలపాడు సమీపంలో కోన క్షేత్రంలోని నీటిగుండం, మర్రిమాను, కోన జలపాతం, మారడమ్మ జలపాతం, కోన చెరువు, కోనక్షేత్రంలోని సీసీ కెమెరాలు, వాహనాల పార్కింగ్‌ను పరిశీలించారు. తిరునాలలో, రథం లాగే సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించినా, గొడవలకు ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని డీఎస్పీ హెచ్చరించారు. అంతకుముందు ఆయన, సీఐ నాగార్జునరెడ్డితో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

రేపు చితంబర స్వామి తిరునాల

గార్లదిన్నె: మండలంలోని పెనకచెర్లలో శనివారం చితంబరస్వామి తిరునాల ఘనంగా నిర్వ హించనున్నారు. గురువారం గ్రామస్తులు మాట్లాడుతూ మహా శివరాత్రి జాగరణ మరుసటి రోజు గ్రామంలో ఏటా చితంబరస్వామి తిరునాల జరుపడం అనవాయితీ అన్నారు. అలాగే రాత్రికి చితంబరస్వామి రథోత్సవం నిర్వహిస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూ లల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకోనున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

శివరాత్రికి ఆలయాల ముస్తాబు

గార్లదిన్నె/యల్లనూరు: శివరాత్రి పండుగ పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబ య్యాయి. శుక్రవారం నిర్వహించే వేడుకలకు గార్లదిన్నె, పెనకచెర్ల, పెనకచెర్ల డ్యాం, కల్లూరు, మర్తాడు ఆలయాల్లో కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కోటంక సుబ్రహ్మణ్యేశ్వర స్వామిదేవాలంలో ప్రసిద్ధి గాంచిన 108 సాల గ్రామ శివ లింగాలు వద్ద ఉత్సవాలకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కాగా శివరాత్రి సందర్భంగా మండలంలోని ఇల్లూరు ఉన్న జడలమ్మ అవ్వగుడిలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు పసల ఆదినారాయణ రూ.5 వేలు విరాళం అందజేశారు. అలాగే యల్లనూరు మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి.

ఘనంగా పూజలు..

గుత్తి: పట్టణంలోని మన్రో సత్రం వద్ద ఉన్న కాశీ విశ్వేశ్వర దేవాలయం (శివాలయం)లో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ ప్రత్యేక పూజల్లో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు అర్చనలు, అభిషేకాలు, హారతి నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రకటన

తాడిపత్రి గ్రామ కాపురస్థులైన ఎద్దుల వెంకట నరసింహారెడ్డి కుమారుడైన ఎద్దుల నారాయణ రెడ్డి అయిన నేను ఇచ్చిన ప్రకటన ఏమనగా! నా యొక్క రిజిష్టర్ లింకు దస్తావేజులు అనంతపురం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు రిజిష్టర్ అయిన డాక్యుమెంట్ నెంబర్లు 3590/1999, 682/1992 మరియు 683/1992 కలిగిన పత్రములు 30 రోజుల క్రితం జిరాక్స్ తీసుకొనుటకు పోయినపుడు సదరు పత్రములు పోయినవి. సదరు విషయం గురించి పోలీసు వారికి కంప్లయింట్ కూడా ఇచ్చియున్నాను. కావున సదరు పత్రములు ఎవరికైనను దొరికిన యెడల క్రింద తెలిపిన అడ్రసుకు తెచ్చి ఇవ్వగలరని విన్నవించుకొంటున్నాను.

వై.నారాయణరెడ్డి,
తండ్రి వై.వెంకటనరసింహారెడ్డి,
డి.నెం.15/606-2, వాటర్ వర్క్స్ రోడ్డు,
తాడిపత్రి, సెల్: 99594 96904

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బీకేఎస్‌లో బ్రిడ్జి శిలాఫలకం ప్రారంభిస్తున్న ఆలూరి సాంబశివారెడ్డి, సమన్వయ కర్త వీరాంజనేయులు



గార్లదిన్నె మండలం బూదేదులో పర్యటించిన సమన్వయకర్త వీరాంజ నేయులు

బుక్కరాయసముద్రం/గార్లదిన్నె: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని విరూపాక్షేశ్వర నగర్ కాలనీలో బ్రిడ్జి, సిమెంట్ రోడ్లు, గుజ్జల సరళాదేవి నగర్ కాలనీలో మంచి నీరు పైప్‌లైను, మోటర్‌ను సమన్వయకర్త వీరాంజనేయులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విరూపాక్షేశ్వర నగర్, గుజ్జల సరళాదేవి నగర్ కాలనీలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో బ్రిడ్జి, తాగునీటి సౌకర్యం, సిమెంట్ రోడ్డు నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవించగా ఎమ్మెల్యే చొరవతో రూ.23 లక్షలతో సిమెంట్ రోడ్డు, 2.50 లక్షల వ్యయంతో గుజ్జల సరళాదేవి నగర్‌లో పేదల దాహార్తి కోసం మోటర్, పైప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి, ఎంపీడీఓ శోభారాణి, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఉప సర్పంచ్ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ రామగోపాల్, ఎంపీటీసీ సుజాత, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు ఆలూరి రమణారెడ్డి, పూల నారాయణస్వామి, బుల్లే రాజా, పుల్లయ్య, శేషానందరెడ్డి, అంజి, లచ్చి, సాకే లక్ష్మీనారాయణ, వరికూటి కాటమయ్య, రామచంద్రారెడ్డి, పురుషోత్తం, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు అమలుతో పేద ప్రజల జీవితాలు వెలుగులు నింపాయని శింగనమల నియోజక వర్గం వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త వీరాంజినేయులు అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గుజ్జల సరళాదేవి నగర్ కాలనీలో ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డితో కలసి ఆయన పర్యటించారు. సమన్వయకర్త మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతనిధులు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రజల ముంగిటకే సేవలు ..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ముంగిటకే సేవలు అందిస్తున్నారని శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజనేయులు అన్నారు.గురువారం మండలంలోని బూదేడు,యర్రగుంట్ల,ముకుందాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నని మరొసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. జగనన్న సంక్షేమ పాలనను ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలన్నారు. చంద్రబాబు చెప్పే అపద్దాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమ పాలన



తాడిపత్రిటౌన్: సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన విజయనగర్ కాలనీ వాసులతో ఎమ్మెల్యే

తాడిపత్రిటౌన్: ఇంటి వద్దకే సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో సచివాలయం-3 పరిధిలోని సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందజేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలతో ప్రజలను చంద్రబాబు ఇబ్బందులకు గురుచేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, సీనియర్ నాయకుడు ఆలూరు రామేశ్వరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

తాడిపత్రి పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన దాదాపు 30 కుటుంబాలు కాలనీ కి చెందిన షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కాలనీకి వెళ్లి దస్తగిరి ఇంటి వద్ద కాలనీ వాసులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాడిపత్రిలో ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి వచ్చిన తర్వాత ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తామని కాలనీ వాసులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో షేక్‌బాబు సాహెబ్, షేక్ చాంద్‌భాషా, షేక్ కాజా, షేక్ రఫీ, ఎస్ఎండీ రఫీ, అంకిరెడ్డిపల్లి విశ్వనాథ్‌రెడ్డి, సుదర్శన్, రంగారెడ్డి, రవి, గురు వున్నారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

అశ్వర్థం అభివృద్ధికి కృషి ..

పెద్దపప్పూరు: అశ్వర్థనారాయణ స్వామి క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. గురువారం ఆయన అశ్వర్థనారాయణ స్వామి, చక్ర భీమ లింగేశ్వరుడిని దర్శించుకున్నారు. అనంతరం రూ.32 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సాంస్కృతిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్య, ఉపాధిహామి రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ అనిల్‌కుమార్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

గుంతకల్లు/శింగనమల: ఎన్నికల నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంతకల్లు నియోజవకర్గ వ్యాప్తంగా దాదాపు 276 పోలింగ్ బూత్‌లు ఉండగా, 2,67,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడే వరకూ ఓటరు జాబితాలో సవరణ ఉంటుందన్నారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమలపై రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతం పైగా ఉన్న దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని పరిస్థితిలో వారు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించామన్నారు. తహసీల్దార్లు శేషఫణి (గుంతకల్లు), భారతి (గుత్తి), చంద్రశేఖర్‌నాయక్ (పామిడి) ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, డిప్యూటీ తహసీల్దార్ బి.రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో యోజకవర్గ ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెన్నల శ్రీను విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 293 పోలింగ్ కేంద్రాలుండగా 2,44,913 మంది ఓటర్లు ఉన్నారన్నారు. రు. నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. కంట్రోల్ రూం, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు ప్రకాష్ రావు, రామకృష్ణ, రాజశేఖర్, సిబ్బంది ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు 'ఉయ్యాలవాడ' విగ్రహావిష్కరణ

తాడిపత్రిరూరల్: పట్టణంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. విగ్రహం తయారీకి అయ్యే మొత్తం రూ.13 లక్షలను తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డిపెద్దారెడ్డి విరాళంగా అందించిన విషయం విదితమే. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి విగ్రహ పీఠానికి రూ.5.5 లక్షలు అందించారు. కాగా శుక్రవారం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవిష్కరించనున్నారు.

విద్యకు సీఎం జగన్ పెద్దపీట

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టీసీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యా, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలతో ఏపీ రాష్ట్రం దేశంలోనే విద్యాపరంగా ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దకాలువ వినోద్‌కుమార్, శావ, నాగేష్‌యాదవ్, రామాంజనేయులు, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని 10వ వార్డు సచివాలయంలో గురువారం రెండో విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు విష్ణుమూర్తి, ఎల్లా రాముడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, కౌన్సిలర్లు సులోచన, వాల్మీకి శివ, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్‌యాదవ్, పట్టణ కన్వీనర్ పీరా, ఉపాధ్యక్షులు వాల్మికి శివ ప్రసాద్, షఫి తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం

యాడికి: మండలంలోని దైవాలమడుగు గ్రామంలో గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న లోవోల్టేజ్ సమస్య గురువారం పరిష్కారమైంది. గ్రమంలోని లోఓల్టేజ్ సమస్యను సర్పంచు పద్మనాభరెడ్డి, ఉప సర్పంచు వన్నూర్‌బీ వారం క్రితం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఎమ్మెల్యే వెంటనే సమస్యను పరిష్కరించాలని ఏఈ రాజారావుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యుత్ అధికారులు దైవాలమడుగులోని బస్టాండు కూడలిలో ఉన్న కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు మోపిరెడ్డి, చంద్రనారాయణ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, వెంకటరమణ, జగదీశ్వర రెడ్డి, మహబూబ్ పీరా, అశోక్, రామచంద్రారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, శంకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం

గుంతకల్లుటౌన్/గుత్తి రూరల్: మెప్మా ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్ కౌన్సిలర్ జింకల సుజాత, అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, మెప్మా సీఎంఎం భవాని, బీఓబీ మేనేజర్ శాంతికుమారి, హెచ్ఎం పంకజం, లాయర్ పార్వతి, మెప్మా సీఓలు పాల్గొన్నారు. అలాగే గుత్తి మండలంలోని బేతాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినులకు ప్రొద్దుటూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జోసెఫ్ కీర్తి ప్రకాష్ బహుమతులను అందజేశారు. హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ పునరుద్ధరణకు పూజలు

పుట్లూరు: మండలంలోని కాలభైరవస్వామి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా గురువారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద హోమం నిర్వహించి గోపూజ చేపట్టారు. దేవదాయ శాఖ అధికారి లింగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

తాడిపత్రి: రూరల్ పరిధిలోని బుగ్గ సమీపంలో కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న ప్రమాదంలో యాతం శివరాం రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. నంద్యాల జిల్లా బందార్లపల్లి గ్రామానికి చెందిన ఆయన గురువారం ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తుండగా కారు ఢీ కొంది. గాయపడిన అతడిని 108 లో తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

యువకుడిపై కత్తితో దాడి

గుంతకల్లు రూరల్: ఆస్తి తగాదాల్లో భాగంగా గురువారం మండలంలోని పాతకొత్తచెరువు గ్రామానికి చెందిన రవి (24) అనే యువకుడిపై శివ అనే యువకుడు కత్తితో దాడి చేశాడు. వివరాలు.. రవి తండ్రి చిన్న రామయ్య, శివ తండ్రి దేవేంద్రతోపాటు మరో ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు. ఆస్తి పంపకాల అనంతరం వారు తల్లి ఆలనాపాలన కోసం 1.8 ఎకరాలను ఆమె పేరున ఉంచారు. కొంత కాలం క్రితం అనారోగ్యంతో ఆమె మృతిచెందింది. ఆ పొలం కోసం గురువారం బస్టాండు సమీపంలో వారు గొడవపడ్డారు. ఆ సమయంలో శివ కత్తితో రవిపై దాడి చేసి పొట్టలో పొడిచాడు. స్థానికులు గాయపడిన రవిని గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం రవి బంధువులు శివపై దాడి చేశారు.

గడ్డివాముకు నిప్పు

పెద్దవడుగూరు: మండలంలోని రావులుడికిలో గురువారం రైతు నారాయణస్వామికి చెందిన వరి గడ్డివాము అగ్నికి ఆహుతయింది. సుమారుగా 50 వేల దాకా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.